నిర్వాసితుల గళం... పూనెం సత్యనారాయణ

- సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- విఆర్.పురం (అల్లూరి జిల్లా)

ప్రజాసమస్యలు, ముఖ్యంగా పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి పూనెం సత్యనారాయణ అలుపెరగని పోరాటాలు చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కొనియాడారు. బుధవారం హఠాన్మరణం చెందిన సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కమిటీ సభ్యులు, పెద్దమట్టపల్లి మాజీ సర్పంచ్ పూనెం సత్యనారాయణ సంతాప సభ గురువారం రేఖపల్లిలో జరిగింది. సత్యనారాయణ భౌతికకాయానికి వి.శ్రీనివాసరావు సహా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సంతాప సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్యనారాయణ అకాల మరణం పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటని అన్నారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం, పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం 40 ఏళ్లపాటు పనిచేశారని వివరించారు. ఆయన కుటుంబం యావత్తు పార్టీలో, వివిధ పదవుల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తోందని తెలిపారు.

సత్యనారాయణ భౌతికకాయంపై పూలమాల వేసి నివాళ్లర్పిస్తున్న వి.శ్రీనివాసరావు

సత్యనారాయణ ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు అర్పించే ఘననివాళని పేర్కొన్నారు. ఆయన పోరాట వారసత్వాన్ని కుటుంబం ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీతి, నిజాయితీ, పట్టుదల కలిగిన వ్యక్తిని కోల్పోయామన్నారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సత్యనారాయణ గొప్ప పోరాట పటిమ కలిగిన నేతని, నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్యనారాయణ క్రమశిక్షణతో పార్టీలో, ప్రజా సంఘాల్లో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. ఆయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటని అన్నారు. సభకు సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు అధ్యక్షత వహించారు.

అశేష జనవాహిని నడుమ అంతిమ యాత్ర

సంతాప సభ అనంతరం అశ్రు నయనాలతో అశేష జనవాహిని నడుమ సత్యనారాయణ అంతిమ యాత్ర రేఖపల్లి నుంచి నూతిగూడెం వరకు సాగింది. తమ నేతను కడసారి చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. సంతాప సభ, అంతియ యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, లోతా రామారావు, మట్ల వాణిశ్రీ, నాయకులు మేకల నాగేశ్వరరావు, ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎజె.రమేష్, గడ్డం స్వామి, బండారు శరత్, ఎంబి నరసారెడ్డి, ఎఐటియుసి తెలంగాణ నాయకులు సిహెచ్.సీతామహాలక్ష్మి, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై నిలదీస్తారని డైవర్షన్ రాజకీయాలు

- వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- గుర్లలో డయేరియా బాధితులకు పరామర్శ
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున సాయం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

మృతుల కుటుంబాలతో మాట్లాడుతున్న వైఎస్ జగన్

టిడిపి కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో వైఫల్యాలపైనా, అపరిష్కృతంగా పేరుకుపోతున్న సమస్యలపైనా ప్రజలు నిలదీస్తారన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగడుగునా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. అటువంటి రాజకీయాలను ఆపి డయేరియా బాధితులకు సాయం చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లా గుర్లలో డయేరియాతో మృతి చెందిన వారి కుటుంబాలను ఆయన గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు వైసిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జగన్ మీడియాతో మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు గ్రామ సచివాలయంలో పంచాయతీరాజ్, విద్యా శాఖ, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, అగ్రికల్చర్, సర్వే, పశు సంవర్ధకశాఖ, విలేజ్ క్లినిక్‌లలో వైద్యులు, ఎఎన్ఎంలు, గ్రామాల్లో ఆశా వర్కర్లు ఎంతో సమన్వయంతో పని చేసేవారని తెలిపారు. నేడు ఆ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికితోడు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్-6 పథకాలను కూడా అమలు చేయడం లేదని తెలిపారు. వీటిన్నింటిపైనా ప్రజలు నిలదీయాలని అన్నారు. గ్రామ స్వరాజ్యం ఎలా నాశనమైందో అని చెప్పడానికి గుర్ల గ్రామంలో డయేరియాతో 14 మంది మరణాలే ఉదాహరణ అని పేర్కొన్నారు. డయేరియా మరణాలపై అక్టోబరు 19న తాను ట్వీట్ చేస్తే తప్ప, ప్రభుత్వం స్పందించలేదన్నారు. మార్చి నుంచి ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం తో సుమారు రూ.1800 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. దీంతో, నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో రోగులు ఉచితంగా వైద్యసేవలు పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు తమ ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు మొదలుపెట్టి, వాటిలో 5 కాలేజీలను గతేడాది ప్రారంభించిందని తెలిపారు. మిగిలిన 12 మెడికల్ కాలేజీలను పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందన్నారు. వాటిలో 5 కాలేజీల్లో సీట్లు మంజూరైతే వాటిని నిర్వహించలేమని లేఖ రాసిందని విమర్శించారు. వీటన్నింటికీ సమాధానాలు చెప్పలేక చివరకు తన చెల్లెలకు, తనకు మధ్య కూడా గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి.సురేష్‌బాబు, మాజీ మంత్రులు సీదిరి అప్పలరాజు, పి.పుష్పశ్రీవాణి, మాజీ ఎంపిలు విజయసాయిరెడ్డి, బెల్లాన చంద్రశేఖర్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఎమ్మెల్యేలు కోలగట్ల వీరభద్రస్వామి, బొత్స అప్పలనర్సయ్య, ధర్మాన కృష్ణదాస్, గొర్లె కిరణ్, రెడ్డి శాంతి, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపడుతున్న అనూరాధ

నోటిఫికేషన్లపై త్వరలో కీలక నిర్ణయం

- ఎపిపిఎస్‌సి ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనూరాధ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగాలకు సంబంధించి కొత్తగా ఇవ్వాల్సిన నోటిఫికేషన్లపై వీలైనంత త్వరగా కీలక నిర్ణయం తీసుకుంటామని ఎపిపిఎస్‌సి ఛైర్‌పర్సన్ ఎఆర్ అనూరాధ తెలిపారు. గురువారం ఉదయం విజయవాడలోని కమిషన్ ప్రధాన కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనూరాధతో కమిషన్ కార్యదర్శి జె ప్రదీప్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. బోర్డు సభ్యులు, కార్యదర్శితో పాటు ఇతర అధికారులు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రస్తుతం పెండింగ్లో ఉన్న నియా మకాలపై బోర్డు సభ్యులు, అధికారులతో ఛైర్‌పర్సన్ సమీక్షించారు. గ్రూప్-1, 2 సహా నిర్వహించాల్సిన పలు నియామక పరీక్షలు, ఇంటర్వ్యూలపైనా, ఉద్యోగాల భర్తీ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతిపాదనలపైనా ఆరా తీశారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - ముప్పాళ్ల (పల్నాడు జిల్లా)

శ్రీనివాసరావు (ఫైల్)

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలంలో గురువారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మాదల గ్రామానికి చెందిన ఉగ్గం శ్రీనివాసరావు (43) ఏడెకరాలు కౌలుకు పొలం తీసుకున్నారు. పత్తి, మిరప, వరి పంటలను సాగు చేశారు. ప్రతి సంవత్సరం కౌలు వ్యవసాయం నష్టాలతో సాగు తున్నప్పటికీ తేరుకుంటాననే ఉద్దేశంతో ఈ ఏడు కౌలు వ్యవసాయం చేపట్టారు. అధిక వర్షాలు, ప్రతికూల పరిస్థితులతో పంట చేతికి రాకపోగా అప్పులు మిగిలాయి. దీనికి తోడు గత ఐదేళ్లగా వ్యవసాయంలో చేసిన అప్పులు కలిపి మొత్తం రూ.15 లక్షలు తేలాయి. దీంతో మానసిక ఒత్తిడికి లోనైన శ్రీనివాసరావు బుధవారం రాత్రి పశువుల పాక వద్ద పురుగుల మందుతాగి పడిపోయారు. గురువారం ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య గంగమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ఎపిఇపిడిసిఎల్‌కు జాతీయ అవార్డు

ప్రజాశక్తి - సీతమ్మధార (విశాఖపట్నం)

అవార్డు అందుకుంటున్న సిఎండి పృథ్వీతేజ్

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఇపిడిసిఎల్) మరో జాతీయ అవార్డు సొంతం చేసుకొంది. ఢిల్లీలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యాన ఈ నెల 22, 23 తేదీలలో 18వ జాతీయ ఇంధన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంధన రంగంలోని వివిధ అంశాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సంస్థలకు '12వ ఇన్నోవేషన్ ఇంపాక్ట్ అవార్డ్స్ ఫర్ డిస్కమ్స్' పేరిట అవార్డులు ప్రదానం చేశారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కొత్త ఆవిష్కరణలను రూపొందిస్తూ, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్న ఎపిఇపిడిసిఎల్‌కు 'కేటగిరీ ఎఫ్ - ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్ - లార్జ్ డిస్కమ్స్' విభాగంలో అవార్డు లభించింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ ది లలిత్‌లో బుధవారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎపిఇపిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్‌కు ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ అనిల్ రాజ్దన్ ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పృథ్వీతేజ్ మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది ఉత్తమ పనితీరుకు నిదర్శనంగా సంస్థ ఈ జాతీయ అవార్డును సొంతం చేసుకుందని తెలిపారు. ఉద్యోగులు జవాబుదారీతనం, పారదర్శకతతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలందించడం ద్వారా మరెన్నో అవార్డులను ముమ్ముందు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులకు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు.

నాలుగేళ్ల కనిష్టానికి భారత కంపెనీల రెవెన్యూ

- క్రిసిల్ అంచనా

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత కంపెనీల రెవెన్యూ వృద్ధి 5-7 శాతానికి పరిమితం కావొచ్చని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. ఇది నాలుగేళ్ల కనిష్టమని పేర్కొంది. నిర్మాణ రంగంలో నెలకొన్న స్తబ్దతనే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. మొత్తం భారత కంపెనీల రెవెన్యూలో నిర్మాణ రంగం 20 శాతం వాటా కలిగి ఉంటుందని తెలిపింది. ఈ రంగానికి సంబంధించిన అనుబంధ పెట్టుబడుల్లోనూ ఒత్తిడి నెలకొందని క్రిసిల్ పేర్కొంది. 435 కంపెనీలను ఖాతాలను విశ్లేషించి ఈ రిపోర్ట్‌ను రూపొందించినట్లు పేర్కొంది. విద్యుత్, స్టీల్, సిమెంట్, ముడి సరుకుల డిమాండ్‌లో స్తబ్ధత చోటు చేసుకుందని విశ్లేషించింది. ఇంతక్రితం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 8.3 శాతం వృద్ధి చోటు చేసుకుందని వెల్లడించింది.

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు : చోళక్రెస్ట్, సి54 & 55, సూపర్ బి-4, తిరువికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032, టి.ఎన్.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("ది ఆక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") లోని నియమాల క్రింద.

క్రింది సంతకందారులు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ది సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిగా, చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులను జారీచేసి రూల్ 3తో చదవగల చట్టంలోని 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో మరియు చట్టం క్రింద సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు సంబంధిత నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించమని కోరుతున్నారు. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల) సేవలను తప్పించుకుంటున్నారని/నివారిస్తున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తారు, కాబట్టి నిబంధనల ప్రకారం అఫిక్స్ చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ ప్రభావితమవుతుంది. డిమాండు నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ క్రింద సంగ్రహించబడ్డాయి:

క్ర.సం.(లు)	రుణగ్రహీత/ల & సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	రుణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం	ఆస్తి / సెక్యూర్డ్ అస్సెట్ వివరణ
1.	రుణ ఖాతా నెం.(లు) : HL10NUK000036217 1) శ్రీ/శ్రీమతి రాజ మహేంద్ర వ్రపు శేషమ్మ 2) శ్రీ/శ్రీమతి కమీరెడ్డి పద్మ 3) శ్రీమతి రాజ మహేంద్ర వ్రపు కోటిలింగం అందరి నివాసం : డోర్ నెం.1, దరిసిమండ్లం, తూర్పు వెంకటాపురం, ప్రకాశం, రామాలయం దగ్గర కనిగిరి-523 247; ఇక్కడ కూడా : 807/1/ 5-13డి/సి దగ్గర, దర్శి వ్యక్తిగత నివాస భవనం, దర్శి, ప్రకాశం-523 247, ఆంధ్రప్రదేశ్, దేవాలయం దగ్గర కనిగిరి-523 247.	₹ 30,00,000/-	19.10.2024 & 14.10.2024 నాటికి రూ. 27,96,584/- (రూపాయలు ఇరవైఏడు లక్షల తొంభైఆరువేల ఐదువందల ఎనభై నాలుగు మాత్రమే)	ప్రకాశం జిల్లా, మార్కాపురంరిజిస్ట్రేషన్ జిల్లా, దర్శి ఉపజిల్లా, దర్శి మండలం, పుట్టా బజార్ ఏరియా, దర్శి గ్రామం, సర్వే నెం.807/1లోని 266.2 చ.గ.ల విస్తీర్ణంలో అందులో 25.51 చ.గ.ల రోడ్డు విస్తరణ కోసం పశ్చిమ భాగం దార్శి మున్సిపాలిటీకి బహుమతిగా ఇవ్వబడింది, మిగిలిన మొత్తం విస్తీర్ణం 240.69 చ.గ.ల ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో సరిహద్దులుగా ఉంది: **సరిహద్దులు : తూర్పు:** పోతంశెట్టి చిన్న నరసింహులు సైట్-86.0 అడుగులు; **దక్షిణం :** పోనెం చిన్నమెలుయాలి సైట్ - 28.0 అ.లు, **పడమర :** 20 లింక్‌ల వెడల్పు- ఫ్రో వే 86.0 అ.లు, **ఉత్తరం :** అన్నవరపు మల్లికార్జున సైట్-28.0 అ.లు. అన్ని సౌలభ్యం హక్కులతో.
2.	రుణ ఖాతా నెం.(లు) : LAP1GUT000109183 1) శ్రీ/శ్రీమతి బొమ్మిడి లక్ష్మణస్వామి (అలియాస్) బొమ్మిడి స్వామి, తండ్రి కోటేశ్వరరావు 2) శ్రీ/శ్రీమతి బొమ్మిడి సుమతి, భర్త లక్ష్మణ స్వామి ఇరువురి నివాసం : 6-199, నిజాంపట్నం, నిజాంపట్నం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 314, రోజా రైస్ మిల్లు దగ్గర గుంటూరు-522 314; ఇక్కడ కూడా : 8-52, డి.నెం.444/1, యాదవ పాలెం కోస్ట్ గార్డ్ కార్యాలయం ఎదురుగా రోడ్డు ఎన్‌పి నిజాంపట్నం గ్రామపంచాయతీ నిజాంపట్నం మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-522 314, కోస్ట్ గార్డ్ కార్యాలయం ఎదురుగా రోడ్డు, గుంటూరు, ఆం.ప్ర-522 314.	₹. 20,00,000/-	19.10.2024 & 14.10.2024 నాటికి రూ. 21,31,700/- (రూపాయలు ఇరవైఒక లక్షల ముప్పైఒకవేల ఏడువందలు మాత్రమే)	బాపట్ల జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, మంతెనవారిపాలెం ఉపజిల్లా, నిజాంపట్నం మండలం, నిజాంపట్నం గ్రామ పంచాయతీ పరిధి, నిజాంపట్నం గ్రామ సర్వే నెం.డి.నెం.444/1 లోని 391.1/2 చ.అ.ల విస్తీర్ణంతో (**ఐటెం నెం.1**) ఆర్‌సిసి 666 చ.అ.లు కలిగిన ఆస్తి మొత్తం భాగం, **ఐటం నెం.1** : 54.3/4 చ.గ.ల విస్తీర్ణపు 446.1/4 చ.గ.ల ఆర్‌సిసి భవనంతో పాటు సైట్ యొక్క సమీప డోర్ నెం. 5-17 సరిహద్దులుగా ఉంది- **391.1/2 చ.గ.ల స్థలపు సరిహద్దులు. (ఐటెం నెం.1) ఉత్తరం** : సరిహద్దు గోడ మరక రత్తయ్యకు చెందినది-87 లింకులు; **దక్షిణం:** పీతం పరమేశ్వరరావు ఆస్తి-85 లింకులు; **తూర్పు** : గంగుల తిరుపతయ్య ఆస్తి-94 లింకులు; **పడమర:** ధొంతిబోయిన శ్రీనివాసరావు ఆస్తి-94 లింకులు. ఈ సరిహద్దుల పరిధిలో 391.1/2 చ.కి. గజాలు లేదా-327.35 చ. మీ.ల స్థలం. **54.3/4 చ.గ.ల దాని కోసం సరిహద్దులు. (ఐటెమ్ నెం.2) ఉత్తరం:** ఐటం నెం.1-19 లింక్‌లు; **దక్షిణం:** పంచాయతీ డొంక - 19 లింకులు; **తూర్పు:** గంగుల నాగేశ్వరరావు ఆస్తి 121 లింకులు; **పడమర:** కొంత వరకు ధొంతిబోయిన నరసింహారావు ఆస్తి మరియు మిగిలిన విస్తీర్ణంలో పీతం పరమేశ్వర రావు ఆస్తి -117 లింకులు. ఈ సరిహద్దుల పరిధిలో 54.3/4 చ.గ.ల దారి మరియు ఐటమ్ నెం.1 మరియు నెం.2 రెండింటికి సంబంధించి 446.1/4 చ.గ.లు లేదా 373.13 చ.మీ.ల **విస్తీర్ణపు స్థలం,** అన్ని సౌలభ్య హక్కులతో ఆర్‌సిసి భవనంతో ఖాళీ స్థలం.

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోపు** వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించబడ్డారు. చెల్లింపు అమలు తేదీ వరకు ఖర్చులు. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత తనఖాగా ఉంచిన స్థిరాస్తి / ఆస్తులకు వ్యతిరేకంగా రుణగ్రహీత(లు) పొందే రుణ సదుపాయం సురక్షిత రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. (లు). రుణగ్రహీత(లు) నిర్ణీత గడువులోగా తమ బాధ్యతలను పూర్తి చేయడంలో విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(4) కింద అన్నిహక్కులను వినియోగించుకునే హక్కు ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు దాని క్రింద ఉన్న నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా మరియు చెల్లింపును గ్రహించడం ద్వారా వాటిని బదిలీ చేయడానికి మాత్రమే పరిమితం కాకుండా. సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను **అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి** కూడా అధికారం ఉంది. సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, సెక్యూర్డ్ ఆస్తుల విక్రయం తర్వాత, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బ్యాలెన్స్ బకాయిలను తిరిగిపొందడానికి ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఉంది. ఈ పరిహారం అదనంగా మరియు ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అందుబాటులో ఉన్న అన్నిఇతర నివారణల నుండి స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సెక్యూర్డ్ ఆస్తుల రీడీమ్ చేయడానికి చట్టంలోని సెక్షన్ 13(8)కి రుణగ్రహీత(ల) దృష్టిని ఆహ్వానిస్తారు మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, సెక్యూర్డ్ ఆస్తుల డిస్పోజల్ లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సెక్యూర్డ్ ఆస్తుల ద్వారా బదిలీచేయడం నుండి నిరోధించబడింది / నిషేధించబడింది సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారుని వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లు అయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని రోజున దిగువ సంతకందారు నుండి దానిని సేకరించవచ్చు.

ప్రదేశం : ప్రకాశం/ బాపట్ల, ఆంధ్రప్రదేశ్
తేది : 19-10-2024

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

వెలువడినది

జాతీయ అంతర్జాతీయ పరిణామాలపై నివేదిక

(2024 సెప్టెంబర్ 29,30 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశం ఆమోదించినది)

వెల : 15/-

ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 0866-2577202, 9490099057



వెలువడినది

వ్యవసాయ కార్మిక రంగంలో కృషి - సమీక్ష

(2024 జనవరి 28- 30 తేదీల్లో తిరువనంతపురం, కేరళలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశం ఆమోదించినది)

వెల : 20/-

ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099018, 9490099057

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400 013.
బ్రాంచ్ చిరునామా : టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్‌ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 11-11-2024న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు **11-11-2024న మ.2.00గం.లకు** విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా : **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008** వద్ద విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **09-11-2024న సా.5.00గం.ల** వరకు లేదా ముందుగా టిసిహెచ్‌ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర.సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
1.	TCHHF0460000100072743	శ్రీ నేరళ్ల వెంకట రత్నకిశోర్ & శ్రీమతి దేవతా ప్రేమ యశస్విని	Rs. 81,07,462/- & 14-02-2023	రూ. 81,00,000/- (రూపాయలు ఎనభైఒక లక్షలు మాత్రమే)	రూ. 8,10,000/- (రూపాయలు ఎనిమిది లక్షల పదివేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ : రిజిస్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.941/2018 ఆధారంగా శ్రీ నేరళ్ల వెంకట రత్న కిషోర్ పేరునగల రూఫ్ ఇల్లు మరియు స్థలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కావలి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కావలి బిట్-2గ్రామం, సర్వే నెం.1985, కావలి టౌన్, వార్డ్ నెం.10, పసుపులేటి వారి వీధి, డోర్ నెం.1-27-2ఎ, అసెస్‌మెంట్ నెం.103009521 కలిగి ఆస్తి మొత్తం భాగం మరియు స్థలం మరియు క్రింది విధంగాఉన్నాయి మరియు **సరిహద్దులు : తూర్పు** : మద్దెల వెంకట సుబ్బమ్మ ఇల్లు, **దక్షిణం** : టిటిడి కల్యాణ మండపం గోడ, **పడమర** : పసుపులేటి నాగభూషణమ్మ ఇల్లు, **ఉత్తరం** : మున్సిపాలిటీ రోడ్డు. ఈ సరిహద్దుల పరిధిలో 18 1/2 అంకణాలు లేదా 148.చ.గజాల స్థలం, 941 చ.అ.ల గ్రౌండ్ రూఫ్ నిర్మాణాలు, అందులో డోర్ నెంతో, ఈ ఇంటి బాత్రూమ్, లెట్రాన్, 941అ.అ.ల ఆర్‌సిసి రూఫ్ పైకప్పు నిర్మాణం 1వ అంతస్తులో, ఈ ఇంటి బాత్రూమ్ కోసం, లాట్రాన్, 2వ అంతస్తులో 666 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ నిర్మాణం, బాత్రూమ్ మరియులాట్రాన్, 347చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ నిర్మాణం, 3వ అంతస్తులో, బాత్రూమ్ మరియు లాట్రాన్ ఈ ఇంటికి డోర్లు, కిటికీలు, డోర్‌ఫ్రేమ్‌లు, అల్మారాలు, రూఫ్ మెటీరి యల్, హెచ్‌ఎస్‌సి నెం.3211400004086, 3211400023860, 3211400038786, 3211400038785, 3211400038828 కరెంట్ మీటర్, డిపాజిట్స్, వైరింగ్, బోరు, పైపులు మొ॥నవి, అందులోని దీని ఈస్‌మెంట్ అపార్ట్‌మెంట్ హక్కులతో.

గమనిక : టిసిహెచ్‌ఎఫ్ఎల్ (ఎస్‌ఎ/163/2024)కి వ్యతిరేకంగా రుణగ్రహీత దాఖలుచేసిన ఎస్‌ఎ అనునది డిఆర్‌టి, విశాఖపట్నం సమక్షంలో పెండింగ్‌లో ఉంది, పేర్కొన్న కేసులో టిసిహెచ్‌ఎఫ్ఎల్‌కి వ్యతిరేకంగా ఎటువంటి స్టే ఆర్డర్ జారీ చేయబడలేదు, బిడ్డర్లు బిడ్‌ను సమర్పించే ముందు తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. వేలం వ్యాజ్యం యొక్క ఫలితానికి లోబడి ఉంటుంది.

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నవి. రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల్లోపు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుతున్నది, విఫలం చెందితే షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడును. అధీకృత అధికారికి వడ్డీ & ఖర్చులు (అమ్మకం ఖర్చులతోసహా), పై పేర్కొన్న బకాయి మొత్తాలను చెల్లించినట్లైతే లేదా వేలం తేదికి ముందు అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలను వడ్డీ మరియు ఖర్చులను చెల్లించినట్లు అతని సంతృప్తి మేరకు రుజువును ఇచ్చినట్లైతే ఇ-వేలం నిలిపి వేయబడుతుంది. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదా నేరుగా కాకుండా స్థిరాస్తి అమ్మకంలో ఏవేని ఆసక్తి ఉన్న హాజరవచ్చును.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:

గమనిక : ఇ-వేలం అనునది 11-11-2024న మ.2.00 గం.లు నుండి మ.3.00 గం.ల మధ్య 10 నిమిషాల చొప్పున పరిమిత పొడిగింపుతో https://bankauctions.in/ ద్వారా చేపట్టబడును.

నియమ మరియు నిబంధనలు :

1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు వాంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరోకాసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. **2) స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. 3)** బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే)గా ఉంటుంది. **4)** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నీ **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున బ్రాంచ్ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. ఎన్‌ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/ ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. **5)** అత్యధిక బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ ఆమెకు సమకూర్చ బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఆఫర్‌ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది. **6)** కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి వారి నిర్ణయం మేరకు అమ్మకంనిలిపి వేయబడవచ్చు/ వాయిదా వేయబడవచ్చును. **7) ముందస్తు అనుమతితో 28-10-2024న ఉ.11.00గం.ల నుండి సా.5.00గం.ల మధ్య స్థిరాస్తి తనిఖీ చేసుకోవచ్చును. 8)** గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము/ బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి జప్తు చేబయుడుతుంది. **9)** పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవు దినమైనచో, 15వ రోజున తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది. **10)** పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ప్రైవేట్ ట్రీటీ అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** ద్వారా జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయిలు పోగొట్టుకుందురు. **11)** ఆస్తికి సంబంధించి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: పై పట్టిక ప్రకారం ఉండును. క్లెయిమ్‌లు, ఏదైనా ఉంటే, ఆస్తికి మరియు దాని స్వభావం మరియు విలువకు సంబంధించిన ఏదైనా ఇతర తెలిసిన వివరాలు: పై పట్టిక ప్రకారం. ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటీ బకాయిగల చట్టబద్ధమైన బాకీతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారుస్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుకోవాల్సిందిగా సలహా ఇవ్వబడినది. **12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు విధానం కొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు నిర్ణీత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ 4 క్లోజర్, బ్లాక్ నెం.605 ఏ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, దీని కోఆర్డినేటర్లు కర్ణాటక & గోవా, మొబైల్ నెం.8142000809,** srinivas@bankauctions.in **& తెలంగాణ & ఆం.ప్ర, మొబైల్ నెం.8142000064,** prakash@bankauctions.in **& ఒడిషా, వెస్ట్ బెంగాల్, చత్తీస్‌ఘడ్, ఎన్ఇ స్టేట్స్, మొబైల్ నెం.8142000030,** pradhan@bankauctions.in, **& తమిళనాడు & కేరళ, మొబైల్ నెం.8142000735,** dinesh@ bankauctions.in **& ఢిల్లీ, ఎన్‌సిఆర్, పంజాబ్, గుజరాత్, హర్యానా & నార్త్ స్టేట్స్, మొబైల్ నెం.9515160064,** prakash@ bankauctions.in **& మహారాష్ట్ర, గుజరాత్ &మధ్యప్రదేశ్, మొబైల్ నెం.8142000725,** arijit@ bank auctions.in **మరియు ఇమెయిల్:** info@bankauctions.in **లేదా మనిష్ బన్సాల్, ఇమెయిల్ ఐడి:** Manish.Bansal @tatacapital.com, **అధీకృత అధికారి, మొబైల్ నెం:8588983696. వాట్సాప్ నెంబరు-9999078669 పై దయచేసి మీ ప్రశ్నను పంపండి. 13)** అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుచే డిపాజిట్‌చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. **14)** పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: http://surl.li/ddgbls లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును. **15) దయచేసి లింక్‌ను కూడాను దర్శించండి:** https://www.tatacapital.com/property-disposal.html

దయచేసి గమనించండి : ఈ ఆస్తి యొక్క అమ్మకం / వేలంకొరకు పేర్కొన్న వేలం పార్ట్‌నర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను **టిసిహెచ్‌ఎఫ్ఎల్** నియమించలేదు. ఈ విషయంలో అన్నిప్రశ్నలు & విచారణ కొరకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 25-10-2024

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్

LAURUS Labs
Chemistry for Better Living

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్

(CIN: L24239AP2005PLC047518)

రిజిస్టర్డ్ ఆఫీస్: లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీస్ 01, ఇ.బోనంగి (గ్రా), పరవాడ (మం), అనకాపల్లి (జి) -531 021, ఆంధ్రప్రదేశ్.
కార్పొరేట్ ఆఫీస్: 2వ అంతస్తు, సెరీన్ ఛాంబర్స్, రోడ్ నెం.7, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034, తెలంగాణ, ఇండియా.
Tel: +91 40 3980 4333 ; Fax : +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఏకీకృత ఆర్థిక ఫలితాల సారాంశం, ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి సిద్ధం చేయడినవి

(రూ.కోట్లలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరం
		30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	30-Jun-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-23 (ఆడిట్‌చేయనివి)	30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-23 (ఆడిట్‌చేయనివి)	31-Mar-23 (ఆడిట్‌చేసినవి)
1	కార్యకలపాల పూర్తి ఆదాయం	1,223.70	1,194.91	1,224.45	2,418.61	2,406.24	5,040.83
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ అంశాల ముందు)	22.81	18.46	53.89	41.27	94.47	236.36
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత)	22.81	18.46	53.89	41.27	94.47	236.36
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత)	19.95	12.68	37.12	32.63	63.91	162.27
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	19.53	12.99	35.47	32.52	59.83	159.40
6	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ అంశాల తరువాత) కేటాయింపులు						
	1) కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులు	19.84	12.51	36.95	32.35	61.80	160.55
	2) నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్	0.11	0.17	0.17	0.28	2.11	1.72
7	కాలవ్యవధి అట్రిబ్యూటెడ్ కొరకు పూర్తి సమగ్ర ఆదాయం కేటాయింపులు						
	1) కంపెనీయొక్క ఈక్విటీ వాటాదారులు	19.42	12.82	35.30	32.24	57.72	157.68
	2) నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్	0.11	0.17	0.17	0.28	2.11	1.72
8	ఈక్విటీ వాటా మూలధనం	107.83	107.83	107.73	107.83	107.73	107.79
9	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా నిల్వలు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి) మరియు నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్						4,003.16
10	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున)						
	1. బేసిక్ : రూ.	0.37	0.23	0.69	0.60	1.15	2.98
	2. డైల్యూటెడ్: రూ.	0.37	0.23	0.68	0.60	1.14	2.97

ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి కొరకు వార్షికం కానివి.

గమనికలు:

1) 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలపై అదనపు సమాచారం.

(రూ.కోట్లలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సంవత్సరం		ముగిసిన సంవత్సరం
		30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	30-Jun-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-23 (ఆడిట్‌చేయనివి)	30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-23 (ఆడిట్‌చేయనివి)	31-Mar-24 (ఆడిట్‌చేసినవి)
1	కార్యకలపాల నుండి పూర్తి రెవెన్యూ	1,184.85	1,116.93	1,158.03	2,301.78	2,265.68	4,812.39
2	పన్నుకు ముందు లాభం	58.09	38.80	63.21	96.89	80.46	301.47
3	పన్ను తరువాత లాభం	42.44	28.78	46.67	71.22	59.74	223.70
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	42.73	29.06	45.44	71.79	57.29	222.94

2) సెబీ (లిస్టింగ్ అండ్ ఆబ్లిగేషన్స్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్)రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలు చేయబడిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విదంగా ఉన్నవి. త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్ మరియు కంపెనీ పేరు www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com నందు అందుబాటులో ఉన్నాయి.

3) ఆడిట్ కమిటీచే సమీక్షించబడిన కంపెనీ యొక్క పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు 24 అక్టోబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆమోదించబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24 అక్టోబర్, 2024

బోర్డు ఆదేశాల మేరకు
లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
డా.సత్యనారాయణ చావ
పూర్తికాలపు డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్